
పాతపట్నం: ముర్రాటలు సమర్పించేందుకు వెళ్తున్న మహిళలు

- ఘనంగా సంక్రాంతి, కనుమ
- సొంతూరికి సుదూర వాసులు
- కుటుంబంతో కలిసి ఆనందంగా..
- ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఊరూవాడ పండుగ


జి.సిగడాం: భక్తజనసంద్రంగా మారిన మెట్టవలస ఏకశిలా పర్వతం

శ్రీకాకుళం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మూడు రోజుల పాటు ఊరూవాడ పండగ సందండి బాగా కనిపించింది. మంగళ, బుధవారాల్లో సంక్రాంతి, కనుమ పండుగలను ఘనంగా జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల్లో స్థిరపడిన వారు, ఉద్యోగాలు చేస్తున్న వారు పండుగకు ఒకరోజు ముందే సొంత గ్రామాలకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో ఆనందంగా గడిపారు. సంక్రాంతి నాడు శ్రీకాకుళంతో పాటు ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి, ఆమదాలవలస, నరసన్న పేట, ఎచ్చెర్ల, పాతపట్నం తదితర పట్టణాల్లో, అన్ని మండలాల్లో పండగ హడావుడి మామూలుగా లేదు. ఎటుచూ సినా జనమే. ప్రతి ఇల్లూ కళకళలాడుతూ కనిపించింది. సంక్రాంతి రోజు పిండి వంటలు చేసుకున్నారు. ఆలయాల్లో పూజలు చేశారు. కనుమ పండగ సందర్భంగా అధికంగా మాంసాహారానికి ప్రాధాన్యం ఇస్తారు. బుధవారం వేకువ జాము నుంచే దుకాణాలు తెరుచుకున్నాయి. శ్రీకాకుళంలో ఒక్కోదుకాణం వద్ద గంటల తరబడి నిరీక్షించి మాంసం కొనుగోలు చేశారు. కిలో మటన్ ఏకంగా రూ. వెయ్యి కాగా.. చేపలు కిలో రూ. 250, అలాగే చికెన్ రూ. 220 ధర పలికాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం పండగ ఖర్చులు.. రూ. 500 కోట్లు పైబడి ఉంటుందని అంచనా. పట్టణ వాసులు సొంతూర్లకు వెళ్లిపోవడంతో నిత్యం రద్దీగా ఉండే శ్రీకాకుళం ప్రధాన జంక్షన్లన్నీ బుధవారం బోసిపోయాయి. ఇక పండగ నేపథ్యంలో మద్యం దుకాణాల వద్ద రద్దీ అంతాఇంతా కాదు. దాదాపు ప్రతి పంచాయతీలోనూ బెల్టు దుకాణాలు వెలిశాయి. వేశారు. ఎక్సైజ్ అధికారులు.. ఈవిషయాన్ని పెద్దగా పట్టించుకోలేదు. గ్రామాల్లో కొందరు దాతలు వస్త్రాలు ఉచితంగా అందజేశారు. రణస్థలం మండలం కోటపాలెం భద్ర మహంకాళితల్లి జాతర సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. విశాఖపట్నం, విజయనగరం నుంచి తరలివచ్చారు. ఎచ్చెర్ల మండలం కేశవరావుపేట పంచాయతీ లక్ష్ముడుపేట గ్రామంలోని మెట్ట ఇంటి పేరుతో ఉన్న వారంతా ఒకే చోట సంక్రాంతి నిర్వహించుకున్నారు. మూడు తరాల వారు సుమారు 100 మంది ఒకేచోట చేరి సందడి చేశారు. విశాఖపట్నం, హైదరాబాద్, రాంచీ, జార్ఖండ్ తదితర ప్రాంతాల్లో ఉద్యోగ రీత్యా స్థిరపడిన వారంతా తరలి వచ్చారు.

జన జాతర

- సంగమేశ్వర, మల్లికార్జున స్వాముల యాత్రకు పోటెత్తిన భక్తులు

ఆమదాలవలస/జి.సిగడాం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస సమీపంలో కొండపై వెలసిన సంగమేశ్వర స్వామి, జి.సిగడాం మండలం మెట్టవలస ఏకశిలా పర్వతంపై కొలువైన మల్లికార్జు స్వామి జాతరకు బుధవారం భక్తులు పోటెత్తారు. సంగమేశ్వరుని దర్శనానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. 164 మెట్లు ఎక్కడానికి క్యూలైన్‌లో బారులు తీరారు. భక్తులకు, వ్యాపారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాతర కమిటీ ఏర్పాట్లు చేసింది. ఆమదాలవలస పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అదే విధంగా మెట్టవలసలోని మల్లికార్జునస్వామిని దర్శించుకునేందుకు జి.సిగడాం, పొందూరు, రాజాం, సంతకవిటి తదితర మండలాల నుంచి వేలాది మంది భక్తులు తరలిరావడంతో ఏకశిలా పర్వతం కిటకిటలాడింది. భక్తుల వినోదం కోసం పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జి.సిగడాం పోలీసులు బందోబస్తు చేపట్టారు.


సంగమేశ్వర ఆలయ ప్రాంగణంలో...


సామూహిక పూజల్లో మహిళలు

సామూహిక పూజలు..

ఇచ్ఛాపురం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బెల్లుపడ శుద్ధికొండపై ఉన్న త్రినాథస్వామి ఆలయంలో 51 జంటలతో మం గళవారం సామూహిక మేళా పూజలు నిర్వహించారు. బెల్లుపడతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళలు జంటగా వచ్చి పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, త్రినాథస్వామి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం: బెల్లుపడలో గాలిపటాల పోటీల్లో యువత


డేలండ్ నైట్ జంక్షన్ వద్ద జన సంచారం లేక ఖాళీగా ఉన్న రోడ్లు


నిర్మానుష్యంగా శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్

బోసిపోయిన నగరం

- జన సంచారం లేక ఖాళీగా రోడ్లు

శ్రీకాకుళం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): జనాలతో నిత్యం రద్దీగా ఉండే శ్రీకాకుళం నగరం బుధవారం బోసిపోయింది. సంకాంత్రి కోసం నగరంలోని జనాలు పల్లె బాట పట్టడంతో వాహనాలు, పాదచారులు తిరగక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. అలాగే, దుకాణాలు సైతం మూత పడడంతో పరిస్థితి కర్ఫ్యూ వాతావరణాన్ని తలపించింది. ఏడు రోడ్ల కూడలి, జీటీ రోడ్డు, పొట్టిశ్రీరాములు కూడలి, డేఅండ్‌నైట్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్, తదితర ప్రాంతాల్లో జన సంచారం లేక నగరం బోసిపోయింది.



ఉమ్మడి.. సందడి

- వాండ్రంగిలో వంద మంది కుటుంబీకులతో సంక్రాంతి పండుగ

జి.సిగడాం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): వందమంది కుటుంబ సభ్యులు ఉమ్మడిగా ఒకే దగ్గర సంక్రాంతి పండగ జరుపుకొంటే ఆ సందడే వేరు. అటువంటి మదుర జ్ఞాపకాలు, తీపి గుర్తులు నూటికో కోటికో జరుగుతుంటాయి. ఇలాంటి దృశ్యం మండలంలోని వాండ్రంగి గ్రామంలో మంగళవారం ఆవిష్కృతమైంది. గ్రామానికి చెందిన చౌదరి (ఉప్పలపాటి శ్రీరామ్మూర్తి, వెలిచేటి సుందరావు, మేదరమెట్ల గుణాకర్‌రావు) కుటుంబీకులు ఎక్కడెక్కడో స్థిరపడ్డారు. వారంతా సంక్రాంతి కోసం గ్రామానికి చేరు కున్నారు. సుమారు వంద మంది ఒకేచోటకు చేరి సంక్రాంతిని నిర్వహించుకున్నారు.

వారికి కనుమ రోజే భోగి

- కొసమాళలో దేవాంగ కులస్థుల ఆచారం

8

వైభవంగా పద్మనాభుని జాతర


గొట్టిపల్లి ప్రాంతంలో కొండలపై సాగు చేస్తున్న అల్లం పంట

అల్లం సాగు.. భలే బాగు

- పంటపై ఆసక్తి చూపుతున్న గిరిజన రైతులు
- దేశవాళీ విత్తనాలతో అధిక దిగుబడులు
- ఎకరాకు రూ.3.5 లక్షల ఆదాయం

మెళియాపుట్టి, జనవరి 15(ఆంధ్రజ్యోతి):

- మెళియాపుట్టి మండలం గొట్టిపల్లి గ్రామానికి చెందిన డి.రాజేష్ అనే గిరిజన రైతు గత ఏడాది 1.50 ఎకరాల్లో అల్లం సాగు చేశాడు. ఎకరానికి రూ.40 వేలు ఆదాయం వచ్చినట్లు తెలిపాడు. జీడి తోటలో అంతర పంటగా అల్లం సాగు చేస్తున్నానని, దీనివల్ల రెండు పంటలతో లాభాలు వస్తున్నట్లు ఆనందం వ్యక్తం చేస్తున్నాడు.
- మెళియాపుట్టి మండలం గొడ్డ గ్రామానికి చెందిన సవర కళ్యాణి అనే గిరిజన మహిళ గత ఏడాది 30 సెంట్లలో అల్లం పంటను సాగు చేసింది. మంచి లాభాలు రావడంతో ఈ ఏడాది తన కొండ పోడులో ఎకరం విస్తీర్ణంలో అల్లం సాగుకు ఉపక్రమించినట్లు తెలిపింది. పెట్టుబడి తక్కువతో ఎక్కువ లాభం వస్తున్నట్లు చెబుతుంది.

అల్లం సాగు గిరిజన రైతులకు లాభాలు తెచ్చిపెడుతుంది. ఎకరాకు రూ.3.50లక్షల వరకు ఆదాయం వస్తుండడంతో రైతులు ఈ పంటను సాగు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. గత రెండేళ్ల నుంచి మెళియాపుట్టి, కొత్తూరు, పాతపట్నం, హిరమండలం, మందస మండలాల్లోని గిరిజన ప్రాంతాల్లో సుమారు 2,500 ఎకరాల్లో అల్లం సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. గత ఏడాది కొత్తూరుకు చెందిన వెలుగు అసోసియేషన్ ద్వారా అల్లం విత్తనాలను 57 మంది రైతులకు ఇచ్చారు. ఎర్రమట్టి, నీరు నిల్వ ఉండని నేలలు అల్లం సాగుకు అనుకూలం. వరి సాగుతో పోల్చితే దీనికి నీటి వినియోగం చాలా తక్కువ. దీంతో మెట్టు ప్రాంతాలైన గొట్టిపల్లి, కేరాశింగి, చందనగిరి, గొడ్డ, సున్నాపురం తదితర గ్రామాల్లో అధికంగా అల్లం పంటను సాగు చేస్తున్నారు. ఎకరా విస్తీర్ణంలో అల్లం సాగు చేసేందుకు వెయ్యి కిలోల విత్తనాలు అవసరం ఉంటుందని రైతులు చెబుతున్నారు. కిలో విత్తనాలు రూ.80. ఈ లెక్కన విత్తనాలకు రూ.80వేలు ఖర్చు అవుతుంది. అలాగే, గోతులు తవ్వేందుకు, ఎరువులకు, కూలీలకు రూ.70వేలు వ్యయం చేయాలి. మొత్తంగా ఎకరాకు రూ.1.50 లక్షల పెట్టుబడి పెట్టాలి. ఆరు టన్నుల వరకు దిగుబడి వస్తుంది. ప్రస్తుతం మార్కెట్‌లో కిలో అల్లం రూ.80 నుంచి రూ.100 వరకు ఉంది. దీంతో ఎకరా పంటను రూ.5 లక్షలకు దాటి విక్రయించగా, ఖర్చులు పోను రూ.3.50లక్షల ఆదాయం వస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అధికంగా దేశవాళీ అల్లం విత్తనాలతో మంచి దిగుబడులు వస్తున్నాయి. ఎర్నాడ్, వేనాడ్, కరుప్పంపాడి, నడియా రకాల విత్తనాలతో కూడా అధిక దిగుబడులు వస్తున్నాయి. అలాగే, మారన్ విత్తనాలను కేరళ నుంచి, మహవ రకం విత్తనాలను మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. విత్తనాలను నాటిన ఎనిమిది నుంచి తొమ్మిది నెలలకే పంట చేతికి అందుతుందని గిరిజన రైతులు చెబుతున్నారు.

ప్రభుత్వ ప్రోత్సాహం..

కొత్త పంటలను సాగు చేసేలా కూటమి ప్రభుత్వం గిరిజనులను ప్రోత్సహిస్తోంది. వ్యవసాయానికి బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు చేస్తుంది. సంప్రదాయ పంటల సాగుతో వస్తున్న నష్టాల నుంచి రైతులను గట్టెక్కించడానికి వారిని వాణిజ్య (మిగతా 7వ పేజీలో..)

కిలో రూపాయికే!

- 16 రకాల కూరగాయలు ఇదే రేటుకే..
- ధరలు భగ్గుమంటున్నా ఇచ్చేస్తారంట
- కస్తూర్బా, మోడల్ స్కూళ్లకు టెండరు
- నోరు మెదపని అధికార యంత్రాంగం



కిలో బీట్‌రూట్ రూపాయి. నిమ్మకాయ ఒకటి రూపాయి. కిలో చిక్కుడు రూపాయి. బీన్స్ రేటు కూడా ఇంతే. అల్లం కిలో పది రూపాయలే. కిలో బీరకాయలు రూపాయే! టెంకాయ కూడా ఇదే రేటే. ఆకుకూరలు కూడా కిలో రూపాయే! కూరగాయల ధరలు భగ్గుమంటున్న సమయంలో ఇవేం రేట్లు అని ఆశ్చర్య పోతున్నారా? ఇది నిజమే! కస్తూర్బా, మోడల్ స్కూళ్లకు ఈ ధరలకే 16 రకాల కూరగాయలు సరఫరా చేస్తానని ఓ కాంట్రాక్టర్ టెండర్ వేశాడు. మార్కెట్‌లో కూరగాయలు 20-60 రూపాయలు ఉన్న నేపథ్యంలో ఇదెలా సాధ్యమన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. దీనిపై అధికారులు కూడా నోరు మెదపడం లేదు.

శ్రీకాకుళం, జనవరి 15(ఆంధ్రజ్యోతి):

ప్రస్తుతం కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి. పండించే రైతులు తక్కువ కావడంతో కూరగాయలను దిగుమతి చేసుకుని రైతుబజారులో విక్రయిస్తున్నవారి సంఖ్య పెరిగిపోయింది. ఏ ఒక్క కూరగాయ.. ఆకుకూరలు సైతం రూ. 20 లోపు కూడా లభించడంలేదు. కానీ ఏకంగా 26 రకాల కూరగాయలను.. అందులో అత్యధిక సరుకులను ఒక్కోటి కిలో రూపాయికే సరఫరా చేస్తామని ఓ వ్యక్తి టెండర్ వేశాడు. జిల్లాలోని కస్తూర్బాగాంధీ విద్యాలయాలు, మోడల్ స్కూళ్లలో విద్యార్థుల భోజనానికి అవసరమైన కూరగాయలు ఇంత తక్కువ ధరకు సరఫరా చేస్తారంట. అక్రమాలు దర్జాగా చేసేందుకే ఇలా టెండర్లు వేశారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

25 కస్తూర్బా, 13 మోడల్ స్కూల్స్‌కు..

జిల్లాలో 25 కస్తూర్బాగాంధీ బాలిక విద్యాయాలకు, 13 మోడల్ స్కూల్స్‌కు సరుకులు సరఫరా చేసేందుకుగాను 'సమగ్ర శిక్ష' తరపున గత ఏడాది డిసెంబరు నెలలో టెండర్లను పిలిచారు. ఇందులో కూరగాయలు, పండ్లు సరఫరాకు ఓ టెండరు.. పాలు, గుడ్లు, కోడిమాంసం సరఫరా కోసం మరో టెండరు.. కిరాణా సరుకులకు మరో టెండరు.. ఇలా వేర్వేరుగా పిలిచారు. ప్రధానంగా కూరగాయలు.. విద్యార్థులకు అవసరమైన పోషకాలు అందిస్తాయి. అయితే జిల్లాకు చెందిన పలువురు కాంట్రాక్టర్లు కూరగాయలను ఫలానా ధరలకు సరఫరా చేస్తామని టెండర్లు వేశారు. అయితే ఓ ఇద్దరు వ్యక్తులు మాత్రం వ్యాపారులే ఆశ్చర్యపోయేలా.. ప్రజలు నివ్వెరపోయేలా ధరలను కోట్ చేస్తూ టెండర్ వేశారు. వాస్తవంగా నిబంధనల ప్రకారం ఎవరు తక్కువ ధరకు కోట్ (సరఫరా) చేస్తే వారికే టెండరు ఖరారు అవుతుంది. ఇది ఇతరత్రా విషయంలో పరిగణనలోకి వస్తుంది. ఆచరణ సాధ్యంకాని విధంగా టెండర్ వేశారంటే.. అక్రమాలకు ఊతం ఇచ్చినట్టేమరి.

16 రకాల కూరగాయలు.. ఒక్కోటి రూపాయికే..

మార్కెట్‌లోనైనా.. రైతు బజార్‌లోనైనా ఎక్కడ చూసినా కిలో కూరగాయలు రూ.20 నుంచి 80లోపు ఉన్నాయి. నిన్నమొన్నటి వరకు టమాటా రూ. 80 ఉండగా.. ఇప్పుడు రూ. 20కు దిగింది. అంతకుమించి తగ్గిన కూరగాయలులేవు. కానీ కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలకు, మోడల్ స్కూల్స్‌కు కూరగాయలు సరఫరా చేస్తామని.. అదీ అత్యధిక కూరగాయలు ఒక్కోటి రూపాయికే ఇస్తామని టెండరు వేశారు. అత్యల్ప ధరకు టెండర్ వేసిన వ్యక్తి తప్పుకోవడంతో ఆతర్వాత నిలిచిన వ్యక్తికి టెండర్ ఖరారు అయింది. ఈ టెండర్‌ను పరిశీలిస్తే.. ఇప్పటి ధరలతో ఇదెలా సాధ్యమో వారికే తెలియాలి. కిలో రూపాయికే కూరగాయలు ఇస్తానంటూ ఇందులో స్పష్టం చేశారు.సదరు వ్యక్తి కోట్ చేసిన ధరలు కొన్ని ఇలా.. బీట్‌రూట్, నిమ్మకాయలు, బీరకాయలు, పొడుగు చిక్కుడు, కరివేపాకు, క్యాబేజీపువ్వు, గోంగూర, పాలకూర, ముల్లంగి, స్వీట్ కార్న్, అరటికాయలు, మునగకాయ, బీన్స్, కొత్తిమీర, తోటకూర.. వీటిని ఒక్కో కూరగాయ, ఆకుకూర కిలో రూపాయికే సరఫరా చేస్తారంట. ఇక మార్కెట్‌లో చిన్నపాటి కొబ్బరికాయ సైతం రూ. 20 పైబడి ఉంటే అదికూడా రూపాయికే ఇస్తారంట.

ఇంకొన్ని కూరగాయలు ధరలు ఇలా..

క్యాబేజీ బుట్ట రూ. 25, బంగాళదుంపలు రూ. 29, దొండకాయలు రూ. 20, బెండకాయలు రూ. 25, ఉల్లిపాయ రూ. 20, అల్లం రూ. 10, పచ్చిమిర్చి రూ. 10, టమాటా రూ.15, క్యారెట్ 15.. ఇలా ఇంకొన్ని కూరగాయలకు టెండర్ వేశారు. మొత్తం 26 రకాల కూరగాయలు కలిపితే రూ. 200 పైబడి మాత్రమే. ఇంత తక్కువకు ఎలా సరఫరా చేయగలరో మరి. తొలిరోజుల్లో సరఫరా చేసి.. తర్వాత మమ అనిపించి.. మొత్తానికే సున్నం వేసేందుకేనని ఇట్టే అర్థమవుతోంది.

మొత్తం కిరికిరి.. డబ్బులు కాజేసేందుకే..

విద్యార్థులకు భోజనం నాణ్యత పరిశీలన తొలినాళ్లలో ఉన్నంతగా తర్వాత ఉండదు. ఇదే విషయం గ్రహించి.. కొంతమంది అధికారుల ప్రోత్సాహంతో తక్కువ ధరలకు టెండరు వేసి.. రికార్డుల్లో మాత్రం కూరగాయలను సరఫరా చేస్తున్నట్లు చూపించి భారీగా డబ్బులు కాజేసేందుకు ఈ ఎత్తుగడ వేశారని తెలుస్తోంది. విద్యార్థులకు న్యాయం జరగాలన్నా.. వారికి మంచి పోషకాలతో కూడిన భోజనం పెట్టాలన్నా నిరంతరం పర్యవేక్షణ ఉండాలి. నిబంధనలు ప్రకారం భోజనం పెట్టాలి. దీనికి సంబంధించి ఓ కీలక ప్రజాప్రతినిధి జోక్యంతో అధికారులు టెండర్లు పెండింగ్‌లో ఉంచినట్లు తెలిసింది.



పండగవేళ... సరికొత్త లుక్కులు

సంక్రాంతి సందర్భంగా స్టార్ హీరోల నుంచి చిన్న హీరోలు నటిస్తున్న సినిమాల వరకు కొత్త పోస్టర్స్ విడుదలయ్యాయి. ఈ ప్రచార చిత్రాలతో ప్రేక్షకులకు పండగ శుభాకాంక్షలు తెలిపారు మేకర్స్.

'రాజాసాబ్' నుంచి ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. శర్వానంద్ కథానాయకుడిగా రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'నారీ నారీ నడుమ మురారీ' టైటిల్‌ను ప్రకటించారు. విశ్వక్‌సేన్ నటిస్తున్న 'లైలా'లో ఫీమేల్ లుక్‌ను రివీల్ చేశారు. బ్రహ్మానందం, రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'బ్రహ్మా ఆనందం' నుంచి కొత్త స్టిల్‌ను విడుదల చేశారు. కిరణ్ అబ్బవరం, రుక్సర్ ఢిల్లాన్ జంటగా తెరకెక్కుతున్న 'దిల్‌రూబా' వచ్చే నెల 14న విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిసున్న సినిమా 'సంతాన ప్రాప్తిరస్తు' నుంచి కొత్త పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు.


చిత్రజ్యోతి
★ SINCE 1965 ★
శ్రీకాకుళం ● గురువారం 16 జనవరి 2025

తారల సంక్రాంతి సంబరాలు









తారలు సంక్రాంతిని ఘనంగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా దిగిన ఫొటోలను సోషల్‌మీడియాలో అభిమానులతో పంచుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి ట్రెడిషనల్ లుక్‌లో కనువిందు చేశారు. రామ్‌చరణ్ తన సతీమణి ఉపాసన, కూతురు క్లీంకారతో కలసి ఫొటో దిగారు. అల్లు అర్జున్ తన సతీమణి స్నేహా రెడ్డి, కూతురు అర్హ, తనయుడు అయాన్‌తో కలసి పిక్ తీసుకున్నారు. మోహన్‌బాబు దంపతులు, తనయుడు విష్ణు ఫ్యామిలీతో తిరుపతిలో కలసి ఫొటోలు దిగారు. వరుణ్‌తేజ్ తన సతీమణి లావణ్యతో కలసి గాలిపటాలు ఎగరేస్తూ ఫొటోలకు ఫోజిచ్చారు. నూతన దంపతులు నాగచైతన్య, శోభితా ధూళిపాళతో సంప్రదాయ దుస్తుల్లో పిక్ తీసుకున్నారు. ఇటీవలే వివాహ బంధంలోకి అడుగుపెట్టిన కీర్తి సురేశ్, ఆంటోని తట్టిల్ జంటగా పండగ వేడుకల్లో తీసుకున్న ఫొటోలను షేర్ చేశారు. అలాగే విఘ్నేష్ నయనతార దంపతులు పిల్లలతో కలసి దిగిన పండగ ఫొటోను షేర్ చేశారు.












నా కెరీర్‌లో మరో బిగ్ బ్లాక్ బస్టర్



వెంకటేశ్

'మా సినిమాను ఇంతగా ఆదరిస్తున్న ప్రేక్షకులకు, అభిమానులకు ధన్యవాదాలు. మేం మంచి ఫ్యామిలీ సినిమా ఇవ్వాలనే ఆలోచనతో సంక్రాంతికి వస్తున్నాం అని చెప్పాం. నా కెరీర్‌లో మరో బిగ్ బ్లాక్ బస్టర్ ఇచ్చిన దర్శకుడు అనిల్‌కు థాంక్స్' అని అన్నారు విక్టరీ వెంకటేశ్. ఆయన నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' విడుదలై విజయం సాధించిన నేపథ్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో మాట్లాడారు. దర్శకుడు అనిల్ మాట్లాడుతూ 'సాధారణంగా బెనిఫిట్ షోలకు ఫ్యాన్స్, యూత్ వెళుతుంటారు. కానీ తొలిసారి ఉదయం నాలుగున్నర షోకి ఫ్యామిలీ ఆడియన్స్ రావడం చాలా ఆనందం కలిగించింది' అన్నారు. సినిమాను హిట్ చేసిన ప్రేక్షకులకు నిర్మాత దిల్ రాజు ధన్యవాదాలు తెలిపారు. పైరసీని ఎంకరేజ్ చేయకుండా థియేటర్లలోనే సినిమా చూడాలని ఆయన కోరారు.

అందమైన ప్రేమకథ





'బేబీ' కలయిక మరోసారి రిపీట్ అవుతోంది. ఆ సినిమాతో సూపర్ హిట్ కొట్టిన ఆనంద్ దేవరకొండ, వైష్ణవిచైతన్య జంటగా మరో చిత్రం తెరకెక్కనుంది. '90స్' వెబ్ సిరీస్‌తో గుర్తింపు తెచ్చుకున్న ఆదిత్య హసన్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మేరకు 'యాన్ అన్‌ఫినిష్డ్ స్టోరీ' పేరుతో ఓ అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల చేశారు. 'మీరు చూసిన మిడిల్ క్లాస్ ఫ్యామిలీ డ్రామా '90స్'లోంచి పుట్టిన అందమైన ప్రేమకథ ఇది. అన్ని వర్గాలను ఆకట్టుకునేలా చిత్రం తెరకెక్కనుంది" అని పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని వివరాలు ప్రకటించనున్నారు. ఈ సినిమాకు ఎడిటర్: నవీన్ నూలి, సినిమాటోగ్రాఫర్: అజీమ్ మహమ్మద్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వహాబ్.

ఆస్కార్ వేడుక రద్దు అవుతుందా?



అమెరికాలోని లాస్‌ఏంజిల్స్ ప్రాంతాన్ని కార్చిచ్చు చుట్టుముట్టి, ఎంతో ఆస్తి నష్టం, ప్రాణ నష్టం కలిగించిన ఫలితం ఇప్పుడు ఆస్కార్ అవార్డుల వేడుకలపై కూడా ప్రభావం చూపుతోందా?. టామ్ హాంక్స్, ఎమ్మా స్టోన్, మెల్ గిబ్సన్, స్టీవెన్ స్పీల్‌బర్గ్ వంటి హాలీవుడ్ ప్రముఖులు ఈ అగ్ని ప్రమాదంతో ఇళ్లు కోల్పోయారు. అలాగే ఆస్కార్ కమిటీలోని నలుగురు సభ్యులు కూడా ఈ కార్చిచ్చు వల్ల ఇళ్లు కోల్పోవడంతో మార్చి రెండున జరగాల్సిన ఆస్కార్ వేడుక రద్దు కావచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. అదే నిజమైతే.. 96 ఏళ్ల ఆస్కార్ చరిత్రలో అవార్డుల వేడుక రద్దు కావడం ఇదే తొలిసారి అవుతుంది. కరోనా వంటి క్లిష్ట సమయంలో కూడా ఆస్కార్ కమిటీ వేడుకని వాయిదా వేసింది తప్ప రద్దు చేయలేదు. ఇప్పుడు కూడా అలాగే చేయవచ్చని కొంతమంది అంటున్నారు. కనీ వినీ ఎరుగని రీతిలో ఇలా కార్చిచ్చు వ్యాపించి లాస్ ఏంజిల్స్‌ను బూడిద కుప్పగా మార్చడంతో ఈ నెల 23న జరగాల్సిన నామినేషన్స్ ప్రకటన వాయిదా వేశారు. పరిస్థితిని గమనిస్తున్న ఆస్కార్ కమిటీ అవార్డుల వేడుక జరిగే తేదీలో ఏదన్నా మార్పు ఉంటే త్వరలో ప్రకటిస్తుందని అంటున్నారు.





7 నుంచి కమ్మసిగడాం జాతర

రణస్థలం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కమ్మసిగడాం మహాలక్ష్మీతల్లి జాతర ఫిబ్రవరి 7 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తెలిపారు. జాతర నిర్వహణపై ఆలయ ప్రాంగణంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో కమిటీ ఉపాధ్యక్షులు వెలిచేటి రామకృష్ణ, వెలిచేటి రాజారవిచంద్ర, వెలిచేటి సూర్యతేజ, కోశాధికారి వెలిచేటి రాజశేఖర్, మన్నె లక్ష్మీప్రసాద్, వి.సురేష్ కుమార్, జి.గురునాథ్, మన్నె కృష్ణానందం, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వస్త్రదానం

జి.సిగడాం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా పెనసాం గ్రామంలో బుధవారం సుమారు వెయ్యి మంది పేదలకు వస్త్రాదానం చేశారు. గ్రామానికి చెందిన టీడీపీ మండల ఉపాధ్యక్షుడు, కుదిరెళ్ల అప్పారావు (బుజ్జి) తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వస్త్రదానం చేశారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

అరసవల్లి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): అరసవల్లిలో నిర్వహిస్తున్న శాశ్వత అన్నదాన పథకానికి నగరంలోని కూన వేణుగోపాలరావు రూ.లక్ష విరాళం బుధవారం అందించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మకు ఈ విరాళాన్ని అందజేశారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆదిత్యుని సేవలో ప్రముఖులు..

ఆదిత్యుడిని పలువురు ప్రముఖులు బుధవారం దర్శించుకున్నారు. పాట్నా హైకోర్టు జడ్జి జస్టిస్ అనుపమ చక్రవర్తి, దేవాదాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, కమిషనర్ శ్రీరామసత్యనారాయణ, సినీ నటుడు సాయికుమార్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకర్‌శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి స్వామి వారి చిత్రపటాన్ని అందించారు. ● సూర్యనారాయణస్వామి ఆలయంలో గోపూజ ఘనంగా నిర్వహించారు. ధర్మపథంలో భాగంగా అనివెట్టి మండపంలో ఆలయ నాధస్వర బృందంతో భక్త కచేరి, నాద స్వరార్చన చేపట్టారు.

గోదా రంగనాథుల కల్యాణం

గార, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): శ్రీకూర్మ క్షేత్రంలో గోదా రంగనాథుల కల్యాణం మంగళవారం ఘనంగా జరిగింది. ఆలయ ఈవో గురునాథరావు, ప్రధాన అర్చకులు సీతారామ నర్సింహాచార్యులు, ఇతర అర్చకులు పాల్గొన్నారు.

శ్వేతగిరిపై గోపూజ

గార, జనవరి 15(ఆంధ్రజ్యోతి): కనుమ పండగ సందర్భంగా శ్వేతగిరిపై బుధవారం గోపూజను నిర్వహించారు. ఆలయ ట్రస్టు చైర్మన్ సుగ్గు మధురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు లక్ష్మీనరసింహాదేవి దంపతులు గోపూజను నిర్వహించారు.

వైద్యులకు సన్మానం

సోంపేట, జనవరి 14 (ఆంధ్రజ్యోతి) : కరోనా సమయంలో ప్రజలకు సేవచేసిన వైద్యులను పండగ సందర్భంగా బుధవారం ఘనంగా సన్మానించారు. సోంపేట ఉన్నత పాఠశాలకు చెందిన 1987-88 బ్యాచ్ విద్యార్థులు వైద్యులు ఎస్. రాజేంద్రప్రసాద్, నిమ్మన దాసు, ఎం.జోగినాయుడు, డి.గోవింద్, లక్ష్మీనారాయణ తదితరులను స్థానికులు సన్మానించారు. కార్యక్రమంలో తెలుకల కృష్ణారావు, మడ్డు తిరుపతిరావు, పసుపురెడ్డి రాము, చంద్రశేఖర్, తడక మాధవరావు పాల్గొన్నారు.

కవిటిలో సైనికుడికి..

కవిటి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఇండియన్ ఆర్మీ డే సందర్భంగా బుధవారం కవిటిలోని ఉషోదయ యువజన సంఘ భవనంలో పి.సురేష్ అనే సైనికుడిని సన్మానించారు. సురేష్ అస్సాంలో పనిచేస్తున్నాడు. సంక్రాంతి సెలవులకు ఇంటికి వచ్చాడు. కార్యక్రమంలో ఉషోదయ సంఘం అధ్యక్షుడు పి.చంద్రశేఖర్, సభ్యులు బి.రమేష్, లక్ష్మణమూర్తి, ఎ.మధు, టి.జైరామ్, ఎ.రాజులు పాల్గొన్నారు.

కమ్మరి కులస్థులను ఆదుకోండి

కవిటి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కమ్మరి(మూలి) కులస్థులను ఆదుకోవాలని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బి.అశోక్‌కు ఆ కులస్థులు బుధవారం వినతిపత్రం అందించారు. కమ్మరి పనిచేసి బతుకు సాగిస్తున్నా మని, సామాజిక భవన నిర్మాణానికి స్థలం, నిధులు అందించాలని కోరారు. చేతి వృత్తిపైనే ఆధారపడిన తమ కుటుంబాలను ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే సతీమణికి
టీడీపీ శాశ్వత సభ్యత్వం

శ్రీకాకుళం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ సతీమణి, నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు స్వాతీశంకర్ టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు. ఆమెకు పార్టీ సభ్యత్వ కార్డును బుధవారం ఎమ్మెల్యే శంకర్ అందజేశారు. ● మాజీ ఎంపీ పాలవలస రాజశేఖరం మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని ఎమ్మెల్యే శంకర్ పరామర్శించారు. రాజశేఖరం కుమారుడు ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, కుమార్తె, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతిని పరామర్శించారు.

కార్యకర్త పాడె మోసిన ఎమ్మెల్యే

శ్రీకాకుళం రూరల్ మండలం కిల్లిపాలెం గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త దుంగ రామకృష్ణ అనారోగ్యంతో బుధవారం మరణించారు. రామకృష్ణ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. అనంతరం కార్యకర్త పాడె మోసి నివాళి అర్పించారు.



కవిటి: ముగ్గుల పోటీ విజేతలకు బహుమతి అందజేస్తున్న దృశ్యం



కంచిలిలో..



కంచిలి: తలతంపర వద్ద గోపూజ చేస్తున్న దృశ్యం

సంక్రాంతి సందడి

జిల్లాలో సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. మంగళవారం సంక్రాంతిని, బుధవారం కనుమను జిల్లా ప్రజలు జరుపుకొన్నారు. వేకువజాము నుంచే గ్రామాల్లో సందడి నెలకొంది. పురోహితులు, జంగమదేవరులు ప్రతి ఇంటికీ వెళ్లి పెద్దలను పొగిడారు. కుల పేరంటాళ్ల గుండాలకు వెళ్లి ఆయా కుంటుబీకులు భక్తిశ్రద్ధలతో మొక్కుల తీర్చుకున్నారు. పెద్దలకు నూతన వస్త్రాలు, మడపల్లను చెల్లించుకున్నారు. హరిదాసుల కీర్తనలు, డూడూ బసవన్నల ఆటలు, ఆకాశంలో గాలిపటాలు, కొత్త దుస్తుల్లో చిన్నారులు, యువత కనిపించి కనువిందు చేశారు. చుట్టాలు, బంధువుల రాకతో గ్రామాల పరిసరాలన్నీ కొత్తదనాన్ని సంతరించుకున్నాయి. కనుమ పండగ సందర్భంగా గోపూజను నిర్వహించారు. ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు తన స్వగ్రామం బంటుపల్లిలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ముగ్గుల పోటీలు, యువతకు ఆటల పోటీలు నిర్వహించి విజాతలకు బహుమతులు అందజేశారు.

-ఆంధ్రజ్యోతి బృందం



రణస్థలం: బంటుపల్లిలో జరిగిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎన్ఈఆర్ దంపతులు



జి.సిగడాం: సంతవురిటిలో బోనాల పండగ



ఇచ్ఛాపురం: పెద్ద జగన్నాథస్వామి ఆలయంలో గోవులకు పూజ చేస్తున్న అర్చకులు



ఇచ్ఛాపురం: బూర్జపాడులో..

ఘనంగా భద్రమహంకాళి జాతర

రణస్థలం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కోటపాలెంలోని భద్రమహంకాళి తల్లి జాతర బుధవారం ఘనంగా జరిగింది. జిల్లాతో పాటు విశాఖపట్నం, విజయనగరం జిల్లాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తుల వినోదం కోసం పలు సాంస్కృతిక కార్యక్రమాలను కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. జేఆర్‌పురం పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



భద్రమహంకాళి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

ఉల్లాసంగా కోడె బండ్ల..



కోడెబండ్ల జాతరలో యువకులు

పొందూరు, జనవరి(ఆంధ్రజ్యోతి) 15 : మండల కేంద్రంతో పాటు లోలుగు, రాపాక గ్రామాల్లో బుధవారం సంక్రాంతి సందర్భంగా పలు గ్రామాలల్లో కోడేబల్లు కోడె బండ్ల జాతర ఉత్సాహంగా జరిగింది. ఈ జాతరలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

బూర్జలో చాకలి లచ్చమాంబ..

బూర్జ,జనవరి 15 (ఆంధ్రజ్యోతి): బూర్జలో చాకలి లచ్చమాంబ పేరంటాల జాతరను గ్రామస్థులు బుధవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే వందలాది మంది భక్తులు లచ్చమాంబను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



ఘటాలతో లచ్చమాంబ ఆలయానికి వెళుతున్న భక్తులు

వారి ఇంటికి పండగొచ్చింది



ఒక చోటకు చేరిన మెట్ట కుటుంబ సభ్యులు

ఎచ్చెర్ల, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కేశవరావుపేట పంచాయతీ లక్ష్ముడుపేటలో మెట్ట ఇంటి పేరుతో ఉన్నవారంతా ఒకే చోట సంక్రాంతి నిర్వహించుకోవడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా వీరంతా గ్రామంలో ఒకే చోట పండగను జరుపుకొన్నారు. విశాఖపట్నం, హైదరాబాద్, రాంచీ, జార్ఖండ్ తదితర ప్రాంతాల్లో ఉద్యోగ రీత్యా స్థిరపడిన వారంతా స్వగ్రామం చేరుకుని సందడిగా గడిపారు. గ్రామానికి చెందిన మెట్ట చక్రపాణి, మెట్ట భూపాలరావు, ఎంఎస్‌వీ ప్రసాదరావు, మెట్ట సుధాకర్ తదితరుల సారథ్యంలో పండగ చేసుకున్నారు.

ఊరూరా బెల్ట్‌షాపులు

- విచ్చలవిడిగా మద్యం విక్రయాలు
- క్వార్టర్‌పై అదనంగా రూ.50 వసూలు
- చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు

ఆమదాలవలస, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): ఆమదాలవలస ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సరుబుజ్జిలి, ఆమదాలవలస మండలాల్లో ఊరూరా బెల్టు షాపులు వెలిశాయి. ఈ బెల్టు షాపులకు మద్యం వ్యాపారులే నేరుగా సరుకు సరఫరా చేస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, ఆటోల్లో మద్యం సీసాలను రవాణా చేసి బెల్టు దుకాణాలకు చేరవేస్తున్నారు. గ్రామాల్లో అర్ధరాత్రి, అపరాత్రి అనే తేడా లేకుండా ఎవరికి వారే మద్యం అమ్మకాలను కొనసాగిస్తున్నారు. బెల్ట్ నిర్వాహకులు క్వార్టర్ బాటిల్‌పై అదనంగా రూ.50 వసూలు చేస్తూ మందుబాబులను దోచుకుంటున్నారు. ఆమదాలవలస మండలంలో రెండు, పట్టణంలో నాలుగు మద్యం దుకాణాలకు లైసెన్స్‌లు మంజూరయ్యాయి. అయితే, వ్యాపారం పెంచుకునేందుకు ఈ దుకాణాల నుంచే వ్యాపారులు బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. బెల్ట్‌షాపుల నిర్వాహకులకు పూర్తిస్థాయిలో అండదండలు అందిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నెలవారి మామూళ్లు అందుతుండడంతో ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. వారి కనుసన్నల్లోనే బెల్ట్ షాపుల నిర్వహణ మూడు పువ్వులు, ఆరు కాయలుగా విరాజిల్లుతుందని పలువురు ఆగ్రహిస్తున్నారు. బెల్ట్‌షాపుల్లో మద్యం సేవించి మందుబాబులు గ్రామాల్లో తగాదాలకు దిగుతున్నారని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్, పోలీస్ అధికారులు స్పందించి బెల్టు షాపులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



ద్విచక్ర వాహనంపై బెల్టు దుకాణానికి మద్యం కేసులు తీసుకెళ్తున్న దృశ్యం

14 మద్యం సీసాలు స్వాధీనం

సోంపేట, జనవరి 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో బెల్టుషాపు లపై దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ లవరాజు తెలిపారు. జింకిభద్రలో బెల్టుషాపు నిర్వహకుడి నుంచి 6, రుషికుద్దలో బెల్టుషాపు నిర్వహకుడి నుంచి 8 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.



మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

అల్లం సాగు.. భలే బాగు

(ఐదో పేజీ తరువాయి)

పంటల వైపు దృష్టి సారించేలా స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో అవగాహన కల్పిస్తోంది. దీనిలో భాగంగా అల్లం పంట సాగు చేసి గిరిజన రైతులు లాభాలు అర్జిస్తున్నారు.

అంతర పంటల సాగుపై దృష్టిపెట్టాలి..

రైతులు అంతర పంటల సాగుపై దృష్టిసారిస్తే మంచిది. ప్రస్తుతం గిరిజన ప్రాంతాల్లో పోడు వ్యవసాయంలో అల్లం సాగు చేసుకుంటే మంచి లాభాలు వస్తాయి. గత ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా కొత్తూరు వెలుగు అసోసియేషన్ ద్వారా రైతులకు విత్తనాలు అందిస్తాం. సాగు విస్తీర్ణం పెంచేందుకు కృషి చేస్తాం.

-దుక్క శరత్‌రెడ్డి, ఉద్యానవశాఖ అధికారి, మెళియాపుట్టి

అవగాహన కల్పిస్తున్నాం..

అల్లం సాగుకు ముందుకు వచ్చేలా కొండ ప్రాంతాల్లో ఉన్న గిరిజన రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. అల్లం సాగుతో లాభాలు వస్తాయి. కొత్త పంటలు సాగు చేసేందుకు మా వంతుగా రైతులకు సహకారం అందిస్తున్నాం.

-జగన్నాథం, కొత్తూరు వెలుగు అసోసియేషన్ రిసోర్సు పర్సన్

లాభాలు వస్తున్నాయి..

అల్లం పంట సాగుకు తక్కువ పెట్టుబడి అవుతుంది. మంచి లాభాలు వస్తున్నాయి. అలాగే, పసుపు, బంతి పూల సాగుతో కూడా లాభాలు పొందుతున్నాం. వరి, అంతర పంటల సాగుతో ఆర్థికంగా ఇబ్బందులు లేవు.

-డి.వరహాలు, నేలబొంతు, మెళియాపుట్టి

రోడ్ల అభివృద్ధే లక్ష్యం: ఎమ్మెల్యే రవికుమార్

పొందూరు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. తన స్వగ్రామం పెనుబర్తిలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చెప్పారు. మొదటి విడతలో సుమారు రూ.40 కోట్లతో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. చిలకపాలెం నుంచి పొందూరు మీదుగా నాలుగురోడ్ల నిర్మాణంతో పాటు జాతీయ రహదారిగా మార్పించేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ సమావేశంలో టీడీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు చింతాడ కృష్ణ వాసుదేవరావు, జగన్నాథరావు తదితరులు ఉన్నారు.● పార్టీలకు అతీతంగా సంక్షేమఫలాలు అందించడమే కూటమి సర్కారు లక్ష్యమని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. గోరింట గ్రామంలో అవినాష్ సావే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన్ను బుధవారం సన్మానించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు కూన వెంకటరావు, ప్రధాన కార్యదర్శి మృదుల, గ్రేహౌండ్ డీఎస్పీ బి.సోమయ్య, గ్రామ సర్పంచ్ చింతాడ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

కోడి రామ్మూర్తికి నివాళి

శ్రీకాకుళం స్పోర్ట్స్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కేఆర్ స్టేడియంలో బుధవారం మల్లయోధుడు కోడి రామ్మూర్తినాయుడు వర్ధంతిని బుధవారం నిర్వహించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కె.శ్రీధర్, ఇతర శిక్షకులు.. రామ్మూర్తినాయుడు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శిక్షకులు అర్జున్‌రెడ్డి, ఇప్పిలి అప్పన్న, సిబ్బంది కైలాస్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

52 మద్యం బాటిళ్లు స్వాధీనం

పాతపట్నం, జనవరి 15(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆర్ఎల్‌పురం గ్రామంలో బుధవారం అక్రమంగా మద్యం బాటిళ్లు తరలిస్తున్న ఓ మహిళను పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. తమకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు గ్రామంలో మాటువేసి ఆమె నుంచి రూ.5148 విలువ చేసే 52 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసు కున్నామన్నారు. ఈ మేరకు ఆమెపై కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ జి.సింహాచలం తెలిపారు. ● చంగుడి గ్రామంలో బహిరంగంగా పేకాట ఆడుతూ పట్టుబడిన ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బి.లావణ్య తెలిపారు. వారి నుంచి రూ.9030 స్వాధీనం చేసుకున్నామన్నారు.

ఘనంగా మకర సంక్రమణ హోమం

పలాసరూరల్,జనవరి 15(ఆంధ్రజ్యోతి): పలాస సీతారామాలయ కాంప్లెక్స్‌లో జగన్నాథ ఆలయంలో జైజగన్నాథ్ ఒడియా బ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో మంగళవారం మకర సంక్రమణం సందర్భంగా ప్రత్యేక హోమం, పూజలు చేశారు. లోక కల్యాణం కోసం ప్రతి నెలా సంక్రమణం రోజున హోమం నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బాబూరావు పండా, సభ్యులు కైలాస్‌పండా, కామేశ్వరపండా, అర్చకుడు దాసు తదితరులు పాల్గొన్నారు.

కిడ్నీ బాధితుడికి సాయం

పలాసరూరల్, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): బొడ్డపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998వ సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థి లండ వాసు కిడ్నీ వ్యాధితో బాధపడు తుండగా సహచరులు సాయమందించారు. ఈ మేరకు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రూ.30 వేల నగదును అందించి, భవిష్యత్‌లో మరింత సాయం అందిస్తామని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాపాక విశ్వనాథం, వెంకట్రావు, సుక్క భీమారావు, మద్దిల పాపారావు, సింహాద్రి, డిల్లీరావు, పద్మ, పుష్పలత, మోహిని, జ్యోతి పాల్గొన్నారు.

నిరుపేదలకు నూతన వస్త్రాల పంపిణీ



వృద్ధులకు నూతన వస్త్రాలను అందజేస్తున్న కొర్ల కవిత, కన్నారావు

హరిపురం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి సందర్భంగా నిరుపేదలకు టీడీపీ సీనియర్ నేత, గాయిత్రీ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాజీ ఎంపీపీ కొర్ల కవితా కన్నారావు స్వగ్రామం వీవీ ఆర్ పురంలో నూతన వస్త్రాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాలను ఇస్కాన్ ప్రతినిధుల ఆధ్వర్యంలో బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా కన్నారావు మాట్లాడుతూ.. నిరుపేదలు పండగ సమయంలో ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతో పాటు ఆనందంగా సంక్రాంతిని జరుపుకోవాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. సుమారు వెయ్యి మంది అభాగ్యులకు అన్న, వస్త్రదానాలు చేశారు. అనంతరం ఇస్కాన్ పలాస ప్రతినిధులు రమణ కృష్ణదాసు, కన్నయదాసు, బంకింరామదాసు ఆధ్యాత్మిక ప్రవచనం చేపట్టారు. కార్యక్రమంలో కాళింగ కార్పొరేషన్ డైరెక్టర్ బావన దుర్యోధన, కారి ఈశ్వరరావు, మార్పు వెంకటేశం, మన్మథరావు, కొంచాడ సురేష్, జగదీష్ పండా తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు నిత్యావసరాలు అందజేత

పలాసరూరల్,జనవరి 15(ఆంధ్రజ్యోతి): సంక్రాంతిని పురస్కరించుకొని లొద్దభద్ర గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు కొత్తపల్లి చిన్నాచారి బుధవారం 350 మంది గిరిజనులకు నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

వీరగున్నమ్మ వంశీయుల ఆత్మీయ కలయిక



గరుడఖండిలో కలుసుకున్న సాసుమాన వీరగున్నమ్మ వంశీయులు

పలాసరూరల్, జనవరి 15(ఆంధ్రజ్యోతి): 'చేనైనా కోయసీయ్.. లేదా బ్రిటీషోడి కుత్తుకైనా కోయసీయ్..' అనే నాదంతో బ్రిటీష్ వారిపై సివంగిలా ఎగిసిపడ్డ వీరవనిత సాసుమాన వీరగున్నమ్మను స్మరించుకుంటూ ఆమె వంశీయులంతా కనుమ సందర్భంగా బుధవారం గరుడఖండి గ్రామంలో కలుసుకున్నారు. మందస గడ్డపై 1940 ఏప్రిల్ ఒకటిన సాసుమాన వీరగున్నమ్మ బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి వీరమరణం పొందారు. నాటి ఆమె పోరాటం, ఆమె వీరత్వాన్ని గుర్తు చేసుకుని ఈ ఆత్మీయ కలయిక నిర్వహించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరమరణం పొంది న గున్నమ్మకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో ఆమె కుటుంబ సభ్యులు సాసుమాన రామారావు, రామినాయుడు, రామయ్య, వైకుంఠరావు, హేమసుందర్, సూర్యనారాయణ, చంద్రమౌళి, అనిల్, వేణుగోపాల్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

మార్పు పద్మనాభాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



కాశీబుగ్గ: నివాళి అర్పిస్తున్న వామపక్షాల నాయకులు

కాశీబుగ్గ/హరిపురం, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): రైతాంగ ఉద్యమంలో వీరోచితంగా పోరాడిన తొలితరం కమ్యూనిస్టు నేత మార్పు పద్మనాభం ఆదర్శనీయుడని వామపక్ష నేతలు అన్నారు. మార్పు పద్మనాభం 59వ వర్ధంతి కార్యక్రమాలను బుధవారం కాశీబుగ్గ, హరిపురంలో నిర్వహిం చారు. ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ.. రైతు సమస్యల పరిష్కారంలో ఉద్యమ వైతాళికుడిగా మార్పు నిలిచారని, పుల్లెల శ్యాంసుందరరావు నాయకత్వంలో రైతు ఉద్యమంలో మార్పు పద్మనాభం పాత్ర మరువలేనిదన్నారు. జమిందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన బళ్లారిలో జైలుశిక్ష అనుభవించిన వ్యక్తి పద్మనాభం అని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. కార్యక్రమాల్లో వామపక్షాల నాయకులు సీహెచ్.వేణుగోపాల్, టి.సన్యాసిరావు, జుత్తు వీరాస్వామి, అజయ్‌కుమార్, మద్దిల రామారావు, మార్పు ట్రస్ట్ అధ్యక్షుడు మట్ట ఖగేశ్వరరావు, కంసు కృష్ణమూర్తి, నల్ల హడ్డీ, పుచ్చ దుర్యోధన, ఉగ్గిపెల్లి సోమనాథం తదితరులు పాల్గొన్నారు.

అంబరాన సంక్రాంతి సంబరాలు



కోటబొమ్మాళి: నిమ్మాడలో పశువులకు పూజ చేస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, కుటుంబ సభ్యులు

● క్రీడలు, ముగ్గుల పోటీల్లో పాల్గొన్న యువత
● అమ్మవార్లను దర్శించుకుని ముర్రాటల సమర్పణ
● గోమాతలకు పూజలు

సంక్రాంతి సంబరాలు గ్రామాల్లో అంబరాన్ని తాకాయి. భోగి రోజున ప్రారంభమైన ఉత్సవాలు మంగళవారం సంక్రాంతి, బుధవారం కనుమ పండుగలను గ్రామాల్లోని ప్రజలు ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ యువకులకు రంగవల్లికలు, వివిధ క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులను అందించారు. మహిళలు గ్రామాల్లో ని ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేయడంతో పాటు అమ్మవార్లకు ముర్రాటలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. గిరిజనులు వివిధ వేషధారణలతో గ్రామాల్లో సంచరించి తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇళ్ల వద్ద సంగమయ్యను, గొబ్బెమ్మలను ఏర్పాటు చేసి పూజలు చేసి ఆనందం పొందారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు స్వగ్రామాలకు వచ్చి కుటుంబ సభ్యులతో ఈ ఉత్సవాలను చేపట్టారు.

-ఆంధ్రజ్యోతి బృందం



నరసన్నపేట: పారశెల్లి గ్రామంలో యువతకు క్రికెట్ కిట్ అందిస్తున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నందిగాం: బడగాంలో టగాఫ్‌వార్ ఆడుతున్న గ్రామస్థులు



టెక్కలి: రావివలసలో నియోజకవర్గ స్థాయి కబడ్డీ పోటీల్లో విజేత జట్టుకు బహుమతి అందిస్తున్న నిర్వాహకులు



హిరమండలం: 'మేమే గుర్రం' వేషధారణ ప్రదర్శనలో గిరిజనులు



ఎల్ఎన్‌పేట: తురకపేటలో సంగమేశ్వరునికి పూజలు చేస్తున్న మహిళలు



కొత్తూరు: ఓండ్రుజోలలో ముగ్గుల పోటీలో యువతులు, చిన్నారులు



కోటబొమ్మాళి: ఊడికలపాడులో గోపూజ చేస్తున్న గ్రామస్థులు



పాతపట్నం: తిడ్డిమి గ్రామంలో మహిళలు వేసిన రంగవల్లులు



పలాస రూరల్: రెంటికోట కాలనీలో గిరిజనుల సందడి



హరిపురం: మూలిపాడులో గోమాతకు పూజ నిర్వహిస్తున్న రైతులు



జలుమూరు: కరవంజ గ్రామంలో వెయిట్ లిఫ్టింగ్ పోటీ దృశ్యం

వారికి కనుమ రోజే భోగి

మెళియాపుట్టి, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కొసమాళలో దేవాంగ కులస్థులు అధికంగా ఉంటారు. వారికి కనుమ పండగ రోజే భోగి నిర్వహించుకోవడం ఆనవాయితీ. ఈ ప్రకారం కొసమాళలో బుధవారం భోగి మంటను వేసి ఆనందం పొందారు. పండగ ఆరు నెలలు ఉందంటే వస్త్రాలు నేసేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లి తాము నేసిన వస్త్రాలను విక్రయించడంలో బిజీగా ఉంటారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి రోజున వారికి పండగ లేదు. కనుమ రోజునే భోగి, సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తుంటారు. ప్రస్తుతం ఆ వీధిలో మగ్గాలు లేకపోయినా పూర్వ నుంచి వస్తున్న ఆచారాన్ని నేటికీ వదలలేదు. దీంతో బుధవారం భోగి మంటలు వేసి పండగ జరిపారు. కార్యక్రమంలో వీరభద్రరావు, సురేష్‌కుమార్, తేజేశ్వరరావు, ఉమా శంకర్, ఆనందరావు, లోహిత్ తదితరులు ఉన్నారు.



కొసమాళ దేవాంగుల వీధిలో భోగి మంట వేసిన దృశ్యం



పాతపట్నం: షిర్డీసాయి ధ్యాన మందిరంలో దీపారాధన

భక్తజన సందోహం

● కన్నుల పండువగా డేకురు కొండ ఉత్సవం

పలాస, జనవరి 15(ఆంధ్రజ్యోతి): డేకురుకొండ ఉత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక హడ్కో కాలనీకి సమీపంలో ఉన్న డేకురుకొండపై ప్రతి ఏటా సంక్రాంతి నాడు ఉత్సవం చేయడం ఆనవాయితీ. కొండపై ఉన్న దేవతామూర్తులను దర్శించుకుని అక్కడ ఉన్న జారుడు కొండపై నుంచి పిల్లలు లేని స్త్రీలు జారితే పిల్లలు పుడతారని నమ్మకం. ఈ కారణంగా సంక్రాంతికి వచ్చే కొత్త అల్లుళ్లు, కోడళ్లతో వందలాది కుటుంబీకులు వచ్చి ఉత్సవం నిర్వహించడం పరిపాటిగా మారింది. నానాటికీ భక్తుల సంఖ్య పెరుగుతుండడంతో తిరునాళ్లలా సందడి నెలకొంది. ఉదయం నుంచి రాత్రి 11 గంటల వరకు ఈ ఉత్సవాలు జరిగాయి. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి డేకురుకొండ ఉత్సవంలో పాల్గొన్నారు. తర్లాకోట జమిందారుల నాటి నుంచి ఈ ఆచారం కొనసాగుతోంది. కాశీబుగ్గ పోలీసుల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.



డేకురుకొండ ఉత్సవంలో పాల్గొన్న ప్రజలు

అలాగే కంబకాయి, చెన్నాపురం గ్రామాల్లోని స్వయంబీమేశ్వర, ఉమారుద్రేశ్వరస్వామి ఆలయాల్లోనూ జాతరలు నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు కమిటీ సభ్యులు శిమ్మ లక్ష్మణరావు తెలిపారు. కంబకాయ గ్రామంలో పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నామన్నారు. నారాయణవలసలో ధనుర్మాసం సందర్భంగా నెలరోజుల పాటు నిర్వహించిన మేలుకొలుపు ముగింపు చేపడుతున్నారు.

వేడుకగా పార్వేట ఉత్సవం

నరసన్నపేట, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో సంతతోటలో వేంకటేశ్వర స్వామి ఆలయంలో పార్వేట ఉత్సవం మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు. అర్చకులు చామర్తి శ్రీనివాస కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో గోదా రంగనాథస్వామి అలక సంబరం, రంగనాథ స్వామి పార్వేట ఉత్సవాన్ని చేపట్టారు. అలాగే రావాడపేట వద్ద కనక దుర్గా అమ్మవారి ఆలయ 7వ వార్సికోత్సవం బుధవారం కనుమ జాతర చేపట్టారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. పారశెల్లిలో జాతర నిర్వహించారు. ● గొట్టిపల్లి హాలహాళేశ్వరస్వామి దేవాలయంలో గురువారం ముక్కనుమ సందర్భంగా జాతర నిర్వహించనున్నారు.



నరసన్నపేట: సంతతోట వేంకటేశ్వర ఆలయంలో స్వామి పార్వేట ఉత్సవం దృశ్యం

తిరుగు ప్రయాణంలో ఇబ్బందులు

● చల్లవానిపేట కూడలిలో ట్రాఫిక్ జాం

జలుమూరు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ అయిపోయింది. ఇతర ప్రాంతాల్లో ఉంటూ స్వగ్రామాలకు వచ్చిన వారు తిరిగి ప్రయాణమయ్యారు. ఒకేసారి వాహనాల్లో వివిధ ప్రాంతాల నుంచి బయలుదేరడంతో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ అంతరాయం కలిగింది. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎక్కడికక్కడ ట్రాఫిక్ సమస్య తలెత్తింది. ప్రధానంగా చల్లవానిపేట కూడలిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వాహనాలు నిలిచిపోవడంతో గంటల తరబడి ప్రయాణికులు అవస్థలు పడ్డారు. వాహనాల రద్దీతో రోడ్లన్నీ కిటకిటలాడుతున్నాయి.



చల్లవానిపేట కూడలిలో నిలిచిపోయిన వాహనాలు



వైభవంగా పద్మనాభుని జాతర

జలుమూరు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): కనుమ పర్వదినం సందర్భంగా శ్రీముఖలింగేశ్వరాలయం క్షేత్రపాలకుడు పద్మనాభుని జాతర బుధవారం వైభవంగా జరిగింది. కరకవలస కొండపై ఉన్న కృష్ణార్జునులను దర్శించుకునేందుకు భక్తులు తరలిరావడంతో వేలాది మంది తరలి వచ్చారు. జలుమూరు, సారవకోట, హిరమండలం, ఎల్ఎన్‌పేట మండలాలకు చెందిన భక్తులు తరలి వచ్చారు. కొండపై కొలువుదీరిన స్వామిని భక్తులు దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వరాలయంలో బుధవారం గోపూజ నిర్వహించారు.

దేవాలయాలను పరిశీలించిన కమిషనర్

కొత్తూరు, జనవరి 15 (ఆంధ్రజ్యోతి): దేవదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ బుధవారం పలు ఆలయాలను సందర్శించి నిర్మాణ పనులను పరిశీలించారు. టీడీపీ నేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు దేవాలయాలను అభివృద్ధి చేయాలని ఆయనను కోరారు. లక్ష్మీనరసింహ స్వామి ఆలయానికి సుమారు రూ.35 లక్షలతో సీసీ రోడ్డు, ఇరపాడు గ్రామం మెట్టూరు బిట్-3 దేవాలయానికి రూ.కోటి మంజూరు చేసినట్లు ప్రసాదరావు తెలిపారు. కార్యక్రమంలో లోతుగెడ్డ లక్ష్మీనారాయణ, ఇందిరారామ్, ఆనంద్, పడాల వెంకట కృష్ణ తదితరులున్నారు.

హోమియో వైద్యుడికి గుర్తింపు



టెక్కలి, జనవరి 15(ఆంధ్రజ్యోతి): టెక్కలి ప్రాంతానికి చెందిన హోమియోపతి వైద్యుడు నంబాళ్ల విద్యాసాగర్‌కు భారత యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నుంచి యూత్ ఐకాన్‌గా అరుదైన గుర్తింపు లభించింది. ఈనెల 11, 12 తేదీల్లో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాక్ ప్రత్యేక ఆహ్వానితుడిగా హాజరయ్యారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 200 మంది ప్రముఖులకు ఈ గౌరవం లభించింది. ప్రధాని మోదీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్- 2047 లక్ష్యాల్లో యువత భాగస్వాములయ్యేలా వారిని చైతన్యం చేయడమే ఈ డైలాగ్ ఉద్దేశమని ఆయన తెలిపారు. హెల్దీ భారత్‌లో హోమియో ప్రాధాన్యాన్ని వివరించినట్లు తెలిపారు.

ఘనంగా సీతమ్మ తల్లి జాతర



అమ్మవారికి దర్శించుకుంటున్న దృశ్యం

పలాస, జనవరి 15(ఆంధ్రజ్యోతి): ఉదయపురం కాలనీ గ్రామదేవత సీతమ్మతల్లి అమ్మవారి జాతర బుధవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి కనుమ రోజున దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. మహిళలు ముర్రాటలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని టీడీపీ నాయకులు లొడగల కామేశ్వర రావు యాదవ్, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు దర్శించుకున్నారు.

రట్టి వల్లభనారాయణ ఉత్సవం..

హరిపురం, జనవరి15 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండగను పురస్కరించుకొని హరిపురం, బాలిగాం, డబారు, ఉమాగిరి, మందస గ్రామాల్లో బుధవారం రట్టి వల్లభ నారాయణ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం నుంచి పట్టువస్త్రాలు, ప్రత్యేక అలంకరణలు, కోలాటం, డప్పు వాయిద్యాలు, ప్రత్యేక నృత్యాలు నడుమ స్వామిని గ్రామాల్లో తిరువీధి నిర్వహించారు. స్వామిని దర్శించనిదే గ్రామం విడిచి కన్నవారింటికి కోడళ్లు, అత్తవారింటికి అల్లుళ్లు వెళ్లరు.

అంతరించిపోతున్న కళలను పరిరక్షించుకోవాలి

వజ్రపుకొత్తూరు, జనవరి 15(ఆంధ్రజ్యోతి): అంతరించిపోతున్న కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గిడుగు రామమూర్తి జానపద కళాపీఠం వ్యవస్థాపకుడు బద్రి కూర్మారావు, విశ్రాంత ఉపకులపతి లజపతిరాయ్, సీనియర్ కళాకారుడు కుమార్ నాయక్ అన్నారు. నగరంపల్లిలో మంగళవారం రాత్రి జానపద కళాజాత నిర్వహించారు. జముకులు, ఏకపాత్రాభినయం, కూచిపూడి, కోలాటం, మిమిక్రీ, జానపద గీతాలాపన కార్యక్రమాలు నిర్వహించారు. కొండల శ్రీధర్, దువ్వాడ మధుకేశ్వరరావు, నెయ్యిల మోహన్, బమ్మిడి ఆనందరావు పాల్గొన్నారు.